క్లుప్తంగా

5న జి.మామిడాడలో జగనన్న సురక్ష

పెదపూడి: ఈ నెల 5న జి.మామిడాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పి.విజయభాస్కర్ మంగళవారం తెలిపారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రాచీన కళలను పరిరక్షించాలి



బొమ్మల తయారీ కళాకారుడు ప్రసాద్‌ను సత్కరిస్తున్న వీరన్న తదితరులు

రంగంపేట: ప్రాచీన కళలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని శ్రీదేవి బాల భక్త భజన సమాజం గురువు పోతుల సుందరరావు(వీరన్న) కోరారు. మండల కేంద్రమైన రంగంపేటలో గణపతి వేడుకల ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆయుర్వేద వైద్యుడు, చెక్క బొమ్మల తయారీ కళాకారుడు వసంతవాడ నాగ ప్రసాద్‌ను సత్కరించారు. దశాబ్దాలుగా బొమ్మలు తయారీలో ప్రసాద్ మంచి దిట్ట అని వీరన్న కొనియాడారు. కార్యక్రమంలో గారపాటి రాంబాబు, ప్రసాద్, కె.అప్పారావు, కె.చిన అప్పారావు, డి.వెంకట్రావు, జుజ్జవరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఏ పరీక్షలో యువకుడి ప్రతిభ



మణికంఠేశ్వరరెడ్డి

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు గ్రామానికి చెందిన సత్తి మణికంఠేశ్వరరెడ్డి సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్(సీఎంఏ) పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా 28వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా మణికంఠేశ్వరరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

ప్రపంచ హృదయ దినోత్సవం

రాజానగరం: గైట్ డిగ్రీ కళాశాలలో హుమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా యూజ్ హార్ట్, నో హార్ట్ అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించుకుంటూ నిత్యం వ్యాయామం చేయాలన్నారు. అవసరమైనంత నిద్ర ఉండాలని, అప్పుడే హృదయానికి భద్రతను అందించినట్టు అవుతుందని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వల్లీ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రయ్య, హెచ్ఓడీ ఎ.మాధవీ కామేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని



విసరపు లక్ష్మీనాగశ్రీ

అనపర్తి: స్థానిక పాతవూరులోని కేపీఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విసరపు లక్ష్మీనాగశ్రీ అండర్-17 బాలికల త్రోబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కె.సుజాత తెలిపారు. ఇటీవల ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో చక్కటి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలులో కొలువైన శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఆలయం వద్ద మంగళవారం భారీగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవదాయశాఖ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో బిక్కవోలు శ్రీలక్ష్మీగణపతి ఆలయ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి నాగశ్రీనివాసరెడ్డి, దేవదాయ శాఖ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

రాజానగరం: బాల్యం నుంచి యుక్త వయసులోకి అడుగుపెడుతున్న కిశోర బాలికలకు ఆరోగ్య రీత్యా ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ దివాన్ చెరువులోని డాక్టర్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా దివాన్ చెరువులో మంగళవారం నిర్వహించిన సదస్సులో డాక్టర్ హేమమాలిని మాట్లాడుతూ ఆరోగ్యం - పరిశుభ్రతపై కిశోర బాలికలు శ్రద్ధ తీసుకోవాలన్నారు. శరీరంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకుంటూ పూర్తి అవగాహనతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా బాలికల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకర వెంకటేశ్వరరావు, ట్రస్టు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగులో చేదోడువాదోడు

- ఆదర్శంగా నిలుస్తున్న ఆర్‌బీకేలు
- రైతాంగానికి అపార సేవలు
- కేంద్ర వ్యవసాయ శాఖ నిపుణుల ప్రశంస



నరేంద్రపురంలోని ఆర్‌బీకే భవనం



కలవచర్లలో రైతులకు వరినాట్లు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌బీకే సిబ్బంది

రాజానగరం: తమది రైతు రాజ్యం (ప్రభుత్వం) అని చెప్పడమే కాదు ఆచరణలోను చూపిస్తూ, దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తరమైన పథకాలు అమలు చేస్తున్నారు. వాటిలో రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బీకేలు) ఒకటి. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే అమలులో ఉన్న రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బీకేలు) వ్యవసాయాభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్నాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకనే కేంద్ర వ్యవసాయ శాఖ నిపుణుల బృందం ఇక్కడకు వచ్చి, ఆర్‌బీకేల పనితీరును, వాటి ద్వారా రైతులకు కలుగుతున్న ప్రయోజనాలను నిశితంగా పరిశీలించి, ప్రశంసలు కురిపించింది. ఇతర రాష్ట్రాలకు కూడా వీటిపై అధ్యయనం చేసి, అమలు చేసేందుకు కృషి చేయాలని కూడా సూచించిందంటే ఏపీలో ఆర్‌బీకేల పాత్ర ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అన్నదాతలకు అండగా..

రాజానగరం మండలంలో 27 ఆర్‌బీకేలు ఉన్నాయి. వీటిలో ఉన్న సిబ్బంది రైతాంగానికి చేరువలో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ, వ్యవసాయంలో చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. చీడ, పీడలను తట్టుకుని, మంచి దిగుబడులను ఇచ్చే వంగడాలను అందించడంతో పాటు పంట సమయంలో అవసరమైన ఎరువులు, పురుగుమందులను రైతులకు సరఫరా చేయడంలో వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. విత్తు నుంచి పండించిన పంటకు మార్కెట్ సదుపాయం కల్పించడం వరకూ రైతాంగానికి అనేక రకాల సేవలు అందిస్తున్నారు.

అనేక సేవలు

కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్‌టీ కార్డులు) జారీ చేయడంతోపాటు ఈ-క్రాపింగ్ చేయడం, పంటల బీమా వంటి అనేక కార్యక్రమాలను ఆర్‌బీకేల సిబ్బంది అందిస్తున్నారు. అతివృష్టి, అనావృష్టి సంభవించినప్పుడు పంట నష్టంపై సర్వే చేసి రైతులకు నెలరోజులలోపు పరిహారాన్ని చెల్లించేలా కృషి చేస్తున్నారు. పంటలకు మద్దతు ధర లేనప్పుడు కనీసం మద్దతు ధరతోనే ధాన్యం, ఇతర పంటల దిగుబడులను ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

రూ.6.75 కోట్లతో నిర్మాణం

రాజానగరం మండలంలో గ్రామ గ్రామాన రూ.6.75 కోట్ల వ్యయంతో 27 రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. వీటి ద్వారా మండలంలోని 14,175 మంది రైతాంగానికి నిత్యం ఏదో ఒక విధంగా వ్యవసాయ పరమైన సేవలను అందుతున్నాయి. విత్తనాల నుంచి ఎరువులు, పురుగు మందులతో పాటు సలహాలు, సూచనలు అందిస్తూ మంచి దిగుబడులు సాధించడంలో ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నాయి.

నకిలీల బెడద తప్పింది

మంచి దిగుబడులు సాధించాలనే ఆతృతతో బయట మార్కెట్‌లో వ్యాపారులు చెప్పే రకరకాల వంగడాలను నమ్మి ఒక్కోసారి మోసం పోవాల్సి వచ్చేంది. ఆ వంగడాలు నకిలీలైతే మంచి దిగుబడుల మాటెలావున్నా, అసలు దిగుబడులే ఉండేవి కావు. పంట పూర్తిగా దెబ్బతినేది. అయితే ఆర్‌బీకేలు వచ్చాక ఆ బాధ తప్పింది. మనకు విత్తనాలు, ఎరువులు, ఏవి కావాల్సినా ఆర్డర్ పెట్టి రప్పిస్తున్నారు.

> **సాగు సులభమైంది**
>
> గ్రామాలలో రైతాంగానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా అపూర్వ సేవలు అందుతున్నాయి. విత్తనాలు దగ్గర నుంచి పంటను విక్రయించడం వరకూ అన్నింటిలోనూ రైతులకు ఆర్‌బీకేల సిబ్బంది అండగా ఉంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆర్‌బీకేలు వచ్చాక వ్యవసాయం తేలికైంది.
>
> – ప్రగడ రాంబాబు, నరేంద్రపురం

ప్రజల ఆశీస్సులతో మళ్లీ జగనన్న ప్రభుత్వమే



బిక్కవోలులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- బిక్కవోలులో గడప గడపకూ మన ప్రభుత్వం

బిక్కవోలు: ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బిక్కవోలు గ్రామంలో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సచివాలయ భవనాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు వంటి ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అక్కడికక్కడే సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ జంగావీర వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ సరేళ్ల సుమలత, ఉప సర్పంచ్ డాక్టర్ జంగా మురళీరెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, గువ్వల సత్తి రెడ్డి, రవి, పంచాయతీ కార్యదర్శి కర్రి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో మెరుగైన జీవనం

- తోకాడలో రూ.8.68 కోట్లతో అభివృద్ధి పనులు
- గడప గడపకూలో జక్కంపూడి గణేష్



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న జక్కంపూడి గణేష్

రాజానగరం: రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవన విధానం మెరుగుపడిందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. మండలంలోని తోకాడలో మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా నేతృత్వంలో తోకాడలో గడచిన నాలుగున్నరేళ్లలో రూ.8.68 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చక్రధరరావు, నెడ్ క్యాప్ డైరెక్టర్ గండి నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం



రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులు

అనపర్తి: రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడమేనని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తి రాంబాబు యువసేన, శ్రీరామకృష్ణ సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో మంగళవారం 13వ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞానందజీ మహరాజ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో సుమారు 150 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రాజమహేంద్రవరం సంజీవని బ్లడ్ బ్యాంక్ ఏఓ ఎస్ఎస్ఎస్ ప్రకాశరావు, సిబ్బంది పర్యవేక్షణలో దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే రక్తదానం చేయడానికి యువత ముందుకొచ్చి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సత్తి సుబ్బారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, రామకృష్ణ మిషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు దుర్గాప్రసాద్, భారత ఆహార సంస్థ సలహా మండలి సభ్యుడు సత్తి త్రినాథరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, జెడ్పీ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, అంసూరి సూర్యనారాయణ, కొవ్వూరి జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థినులకు వైద్య పరీక్షలు

గోకవరం: వీరలంకపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల వసతి గృహం విద్యార్థినులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వసతి గృహంలో ఓ విద్యార్థిని అస్వస్థతకు గురి కావడంతో చికిత్స కోసం గోకవరం ప్రభుత్వాస్పత్రికి వచ్చింది. ఈ క్రమంలో వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో పుకార్లు రావడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యాన సిబ్బంది ఆ వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎటువంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని నిర్ధారించారు. నలుగురు విద్యార్థినులు సాధారణ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నట్లు గుర్తించారు. అనంతరం భోజన శాలను సందర్శించి, విద్యార్థినులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ శంకర్, రమ్య, ఏఎన్ఎంలు సూర్యకాంతం, పవన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కన్నా ఆశ్రయ్‌కు ఆర్థిక సహాయం

మధురపూడి: కోరుకొండ మండలం బూరుగుపూడిలోని కన్నా ఆశ్రయ ఫౌండేషన్‌లోని దివ్యాంగులకు మంగళవారం ఆర్థికసాయం చేశారు. రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985 – 86లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఈ వితరణ చేసి, స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కార్యక్రమంలో పసలూడి గణపతి, పిరాట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ తరగతులు ప్రారంభం

కంబాలచెరువు: ఆర్ట్స్ కళాశాలలోని ఎమ్మెస్సీ విద్యార్థులకు సైన్స్ అంశాల్లో శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. దీనిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ వరకూ ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న భౌతికశాస్త్ర విద్యార్థులకు, బీఎస్సీ తృతీయ సంవత్సరం రెన్యువబుల్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. మొత్తం 50 మందికి త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ, ప్రొటోటైప్ డిజైనింగ్, సౌరశక్తిపై వారం రోజులు శిక్షణనిస్తామన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యమే లక్ష్యం



రాజానగరంలో ఫైలేరియా బాధితులకు ప్లాస్టిక్ టబ్‌లు అందజేస్తున్న దృశ్యం



కోరుకొండలో నిర్వహించిన వైద్యశిబిరం



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మిలు

రాజానగరం: ప్రజలందరికీ మెరుగైన వైద్య అందించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు అన్నారు. రాజానగరం ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టి.రవికుమార్ పర్యవేక్షణలో 740 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా 26 మందికి ఫైలేరియా బాధితులకు ప్లాస్టిక్ టబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు, ఎంపీడీఓ బి.రామారావు, ప్రత్యేక అధికారి వీణాదేవి, డిప్యూటీ తహసీల్దార్ సునీత, పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

కోరుకొండలో..

మధురపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కోరుకొండ 1 సచివాలయంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, జ్వరం తదితర వాటికి పరీక్షలు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వైద్య సేవలు పొందారు. శిబిరాన్ని తహసీల్దార్ పాపారావు ప్రారంభించారు. సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ, ఉప సర్పంచ్ నేతుల చిన్ని, ఎంపీటీసీ గొల్లపల్లి ప్రవీణ్, సచివాలయం సెక్రటరీ రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే బుధవారం కోరుకొండ-2 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించనున్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా

బిక్కవోలు: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొంకుదురు పీహెచ్‌సీ పరిధిలోని కొమరిపాలెం సచివాలయం-1 వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల్లోంచి పుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మరో అద్భుతమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే వీలు ఏర్పడిందన్నారు. శిబిరంలో 836 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, జెడ్పీటీసీ రొంగల పద్మావతి, సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్, ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వైద్యులు జి.వి జయలక్ష్మి, అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

అనపర్తి: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష శ్రీరామరక్షగా నిలస్తుందని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామవరంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గీతావరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గిరడా గంగాభవాని, ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పీహెచ్‌సీ వైద్యాధికారి సుమతి, పీహెచ్‌సీ వైద్యురాలు మీనాక్షి, వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

గోకవరం: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని మల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. శిబిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వైద్య సేవలందించి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో 623 మంది వైద్య సేవలు పొందగా 39 మంది ఆరోగ్యశ్రీకి నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపీడీఓ పద్మాజ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కొమరిపాలెం జగనన్న సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



గోకవరం మండలం మల్లవరంలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలు పంపిణీ చేస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి



ఏపీత్రయం గ్రామ సభలో మాట్లాడుతున్న చైర్మన్ గుండా ఈశ్వరరావు

పెదపూడి: గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఏపీత్రయం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్మన్ గుండా ఈశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలో అభివృద్ధి కోసం ఏయే పనులు చేయాలో చర్చించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ అడబాల అనురాధ, ఎంపీటీసీ సభ్యురాలు పెండెం జ్ఞాన ప్రసూన, పంచాయతీ కార్యదర్శి బాలత్రిపుర సుందరి పాల్గొన్నారు. పెదపూడిలో నిర్వహించిన గ్రామ సభలో సచివాలయ కార్యదర్శి మన్యం శ్రీనివాస్ చౌదరి, వీఆర్వో చండి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పురస్కారం

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురం సర్పంచ్ బుంగా రామారావు మహాత్మాగాంధీ జాతీయ పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి తనను ఎంపికచేశారన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

నేడు బిక్కవోలులో గడప గడపకూ..

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలులో బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట



విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు జెడ్పీటీసీలు సత్తి గీతావరలక్ష్మి, రొంగల పద్మావతి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చిర్ల వీర్రాఘవరెడ్డి, మండ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండారు వ్యాఖ్యలు అనైతికం

మధురపూడి: రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రోజాపై టీడీపీ నాయకుడు బండారు సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు అనైతికమని, అతడిని కఠినంగా శిక్షించాలని కోటికేశవరం సర్పంచ్ ముదే సింధూదివ్య డిమాండ్ చేశారు. ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళలను హీనంగా చూసే పెత్తందారీ స్వభావం బండారుకు ఉందన్నారు. ఆయన వ్యాఖ్యలను న్యాయస్థానాలు సుమోటోగా తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ఉద్యమించిన ఉద్యమకారులను ప్రపంచ బ్యాంకు ఏజెంట్‌గా పనిచేసిన చంద్రబాబు బషీర్‌బాగ్‌లో కాల్చి చంపించారని దుయ్యబట్టారు.

సత్రం భూముల సర్వేపై కాలయాపన

గోకవరం: రంపయర్రంపాలెంలో అన్యాక్రాంతమైన సుందరమ్మ సత్రం భూముల సర్వేపై రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. ఆ సత్రం భూములను పరిరక్షించాలనే డిమాండుతో సంఘం ఆధ్వర్యాన గ్రామంలో మంగళవారం నిరసన తెలిపారు. సత్రం భూముల్లో ఇంకా 15 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని, దీనిపై రెవెన్యూ అధికారులు సర్వే చేసి, ఎండోమెంట్ అధికారులకు అప్పగించాలని వీరాంజనేయులు అన్నారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు దేశెట్టి సురేష్, గుడిసె చెల్లారావు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ నేర పరిశోధనలో నైపుణ్యాలు పెంచుకోవాలి

గోకవరం: అటవీ శాఖ సిబ్బంది అటవీ నేర పరిశోధనలో నైపుణ్యాలు పెంచుకోవాలని ఫోక్సుపేట రేంజర్ ఎం.కరుణాకర్ అన్నారు. అటవీ నేరాల్లో సాక్ష్యాధారాలను సేకరణలో మెళకువలపై సూదికొండ గ్రామంలోని ఫోక్సుపేట అటవీ శాఖ కార్యాలయంలో సిబ్బందికి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 75వ వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరుణాకర్ మాట్లాడుతూ, వన్యప్రాణి నేరాలను గుర్తించడంతో పాటు నేర నిరూపణకు ఉపయోగపడే సాక్ష్యాలను సిబ్బంది సంపాదించాలని, తద్వారా అటవీ సంపదను కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ సుజాత, సెక్షన్ ఆఫీసర్లు నూకరాజుదొర, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.